విశాలాంధ్ర కృష్ణా జిల్లా

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లా ఖనిజ పౌండేషన్స్ ట్రస్ట్ (డీఎంఎఫ్‌టీ) నిదులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని డీకె. బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ జిల్లా ఖనిజ ఫౌండేషన్స్ ట్రస్ట్ నిధుల వినియోగంపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డీఎంఎఫ్‌టీ నిధులతో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, అందుకు సంబందించిన పెండింగ్ పనులను పూర్తిచేయడంతో పాటు ఇంకా మొదలుకాని పనులకు టెండర్ ప్రక్రియ మొదలు పెట్టి పనులను ప్రారంభించాలని అదికారులకు సూచించారు. ఇప్పటి వరకు ఏఏ పనులు పూర్తయ్యాయి, టెండర్లు పిలిచి పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలు టెండర్లు పిలవాల్సిన పనులు, బిల్లుల చెల్లింపు తదితర వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో శాఖల వారీగా రిపోర్టును సమర్పించాలని అన్నారు. పూర్తయిన పనులకు సంబందించిన బిల్లులను వెంటనే రూపొందించి ఆలస్యం చేయకుండా సకాలంలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎస్‌ఈ విజయకుమారి, ఇరిగేషన్ డ్రైనేజ్ ఈఈ విజయలక్ష్మి, ఇరిగేషన్ డీఈ శ్రీనివాసరావు, భూగర్భగనుల శాఖ సూపరింటెండెంట్ రామకృష్ణ వివిధ శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

'అగ్రికల్చర్ ప్రాక్టీస్, ఫార్మర్‌ఫీల్డ్ స్కూల్' నిర్వహించాలి

రైతులు మేలైన యాజమాన్య పద్దతులు అవలంభించి మంచి దిగుబడులు సాధించి, అధిక ఆదాయం పొందే విదంగా జిల్లాలో పొలంబడి (ఫార్మర్ ఫీల్డ్ స్కూల్) రైతు క్షేత్ర పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకె.బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మీకోసం సమావేశ హాలులో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిఏపి (గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్) పొలంబడి కార్యక్రమాలపై జిల్లా స్థాయి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అగ్రికల్చర్ యూనివర్శిటీ శాస్త్రవేత్తల మార్గదర్శకాలు, సూచనలు పాటిస్తూ విత్తనం నుండి విక్రయం వరకు అవసరం మేరకు మాత్రమే ఎరువులు, పురుగు మందులు వాడుతూ పంటలు పండించాలన్నదే జిఏపి పొలంబడి ముఖ్యఉద్దేశ్యం అన్నారు. 233 పురుగుమందుల అవశేషాలు 7 పారామీటర్ల లో ఎన్ఎబిఎల్& ల్యాబ్ లో పరీక్ష చేసి సర్టిఫికెట్ ఇస్తారని తెలిపారు. మేలైన యాజమాన్య పద్దతులతో అన్ని రకాల పంటలలో(ప్రత్తి పంట తప్ప) 14 వారాల పాటు రైతులకు శిక్షణ ఇవ్వటం, అక్రిడిటేషన్ బోర్డు వారు పండించే పంటలో ఎంత శాతం పురుగు మరియు ఎరువుల అవశేషాల శాతం ఎంత ఉందో నిర్ధారణ చేసి ఎఫ్ఎస్ఎస్ఎఐ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్టిఫై చేసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ సేంద్రియ ఉత్పత్తుల సర్టిఫికేషన్ అథారిటీ వారు రైతులకు ఐఎన్‌డి జిఏపి సర్టిఫికెట్ ఇస్తారన్నారు. జిల్లాలో పొలంబడి కార్యక్రమాలు గ్రామాల్లోనే ఉంటూ సొంతగా సాగుచేసే రైతులను గుర్తించి క్షేత్రస్తాయిలో ప్రాక్టికల్‌గా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాస్థాయిలో శిక్షణ పొందిన వారు గ్రామస్థాయి వ్యవసాయ ఉద్యాన సహాయకులకు మార్గదర్శకం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్. పద్మావతి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జిఏపి పొలంబడిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు, వ్యవసాయశాఖ నాచురల్ ఫార్మింగ్ డిపిఎం కె. పార్థసారధి, గూడూరు బంటుమిల్లి మండల వ్యవసాయ అధికారులు జివి. శివప్రసాద్, బి.శివరామకృష్ణ ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులకు శిక్షణ ఇచ్చారని, అదేవిధంగా గ్రామ వ్యవసాయ సహాయులకు వీరు శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైంటిస్ట్ సుధారాణి, ఏడి కె. శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ ఏడీలు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

రూ.2.90 కోట్లతో డ్రైనేజీ పనులు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : మండలంలోని వడ్లమన్నాడు గ్రామం డ్రెయిన్ లో జరుగుతున్న తూడు, కాడ తొలగింపు పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇరిగేషన్ కాల్వలు, డ్రైనేజీ కాలువల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎక్కడికక్కడ రైతులు దగ్గరుండి పర్యవేక్షించుకోవాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఎకరాకు సాగునీరు అందిస్తున్నామని అదేవిధంగా ఒక్క ఎకరా కూడా వర్షపు నీటితో మునగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఒక కోటి,58 లక్షల,55 వేల నిధులతో నియోజకవర్గంలోని 8 మేజర్ నీటి చానల్స్ మరియు 90లక్షల,30వేల నిధులతో 5 మేజర్ డ్రైనేజీ కాలువల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే రాము తెలియజేశారు. అలాగే రైతన్నలందరూ శ్రద్ధ వహించి కాలువల్లో, డ్రైన్లలో పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కారం అయ్యేలా ఎక్కడికక్కడ తమకు సలహాలు, సూచనలు ఇవ్వాలని ఎమ్మెల్యే రాము కోరారు. ఈ కార్యక్రమంలో వడ్లమన్నాడు గ్రామ టిడిపి నాయకులు, రైతు సంఘాల పెద్దలు, గుడ్లవల్లేరు మండల టిడిపి- జనసేన- బిజెపి పార్టీల నేతలు, కార్యకర్తలు,పలువురు రైతులు, పాల్గొన్నారు.

శాశ్వత భవనాలు నిర్మించాలి

ఏఐఎస్‌వైఫ్ రాష్ట్ర కోశాధికారి సాయికుమార్

విశాలాంధ్ర-గన్నవరం : హాస్టళ్లకు శాశ్వత వెంటనే భవనాలు నిర్మించాలని, హాస్టల్ భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని వెంటనే వాటికి మరమ్మతులు చేయాలని ఏఐఎస్‌వైఫ్ రాష్ట్ర కోశాధికారి యం సాయి కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమెండ్ చేశారు. గన్నవరం పరిధిలోని వేపగుంటలోని ఎస్సీ హాస్టల్‌ను బుధవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ హాస్టల్‌కు శాశ్వత భవనాలను వెంటనే ఏర్పాటు చేయాలని, హాస్టల్లో ప్రధానంగా పర్మినెంట్ బిల్డింగు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే భవనాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని, విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టినా మరమ్మతులు చేయకుండా అక్కడ నుంచి వేపగుంటలో ఒక ప్రైవేట్ బిల్డింగ్ అద్దెకు తీసుకొని అందులో హాస్టల్ నడపుతున్నారని, ఈ భవనంలో 80 మంది విద్యార్థులు ఉండగా వాళ్ళు పడుకోవడానికి కూడా చాలా కష్టంగా ఉందని, కావున వెంటనే విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల పక్షాన ఏఐఎస్ఎఫ్ తరుపున డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఆగస్టు 7వ తేదీన కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం విద్యార్థుల కలుపుకొని పెద్ద ఎత్తున చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కృష్ణాజిల్లా కన్వీనర్ సాదిక్ నాయకులు సన్నీ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో 'క్రీడా దినోత్సవం'

విశాలాంధ్ర-కూచిపూడి : విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలలలో వారం రోజులు పాటు నిర్వహించే" శిక్షా సప్తాహ్"కార్యక్రమంలో భాగంగా మూడవ రోజైన బుధవారం వివిధ రకాల క్రీడాలకు ప్రాధాన్య తిస్తూ 'క్రీడా దినోత్సవం' నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ప్రాచీన సాంప్రదాయఆటలైన తొక్కుడు బిళ్ళ, బంతి విసురుట, ఇసుకతో గూళ్ళు కట్టడం, కళ్ళకుగంతలు కట్టుకొని తాకటం, కుంటుకుంటు, లాంటి ఆటలు నిర్వహించారు కూచిపూడి శ్రీ సిద్దేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులతో ఆటలను ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గుంటూరు వెంకట సత్య ప్రసాద్ పర్యవేక్షణలో డ్రిల్ మాస్టర్ తటవర్తి దానా రావునిర్వహించారు. అలాగే ఎంపీ ఎలిమెంటరీ రెగ్యులర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎన్ శివలక్ష్మిపర్యవేక్షణలో ఆటల పోటీలను నిర్వహించారు. మంత్రి పాలెం ఎం.పీ.యు.పి. పాఠశాలలో నిర్వహించిన వివిధ రకాల ఆటలు పోటీలను మండల విద్యాశాఖ అధికారి-1 ఎన్. శివ శంకర్ పరిశీలించారు. భట్లపెనుమర్రు ఎంపీ ఎలిమెంటరీ (రెగ్యులర్) పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలను ఎంఈఓ-2 కే శ్రీ లక్ష్మి పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని సైతం పరిశీలించారు. మండలంలోని కాజ,కోసూరు, మొవ్వ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే క్రీడలు వారిలో మానసిక ఉల్లాసాన్నికలిగింపజేస్తాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అదేవిధంగా శారీరకసౌష్టవంప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో సిఆర్పిలు తాతా సమర్పణ రావు (కూచిపూడి), పంది కృష్ణార్జునరావు (నిడుమోలు), కంచర్ల అంజనేయులు (పెడసనగల్లు),చీలి నాగరాజు (కోసూరు), చలమలశెట్టి శ్రీమన్నారాయణ (మొవ్వ), సిహెచ్ నాగ హిమజ (కాజ) ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల తోపాటు పాల్గొన్నారు.

క్రీడాకారులకు వాలీబాల్ శిక్షణ

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం లో వాలీబాల్ శిక్షణా కార్యక్రమం ఉత్సాహంగా సాగుతుంది. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో ఆసక్తి కలిగిన వర్ధమాన క్రీడాకారులకు వాలీబాల్ క్లబ్ అధ్యక్షులు కే.వి.ఆర్ కిషోర్ స్వాగతం పలికారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసి జాతికి అందించేందుకు వాకర్స్ అసోసియేషన్, వాలీబాల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రోత్సాహిస్తున్నట్లు అధ్యక్షులు కిషోర్, కార్యనిర్వాహక కార్యదర్శి ధనియాల నాగరాజు తెలిపారు. అలాగే త్వరలో అందరి సహకారం తో క్రీడా ప్రాంగణం లో క్రీడా ప్రేమికులకు అందుబాటులోకి "ఓపెన్ జిమ్" తెస్తున్నట్లు కిషోర్, నాగరాజులు తెలిపారు.

పాఠశాలలో 'శిక్షా సప్తాహ్' వారోత్సవాలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: జాతీయ విద్యా విధానం ప్రవేశపెట్టిన శిక్షా సప్తాహ్ నాలోగవ వారోత్సవాలు భాగంగా నేడు క్రీడా దినోత్సవం నిర్వహించినట్లు ఎమ్యీఒ 2 శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ క్రీడా దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పలు క్రీడా అంశాలు నిర్వహించారని, గతం లో పెద్దలు ,పిన్నలు ఆడుకునే ఆటలు మరుగున పడిపోయాయని దైనందిన జీవితంలో ఆటలకి, కుటుంబ సభ్యులు కలుసుకోవడం మరిచిపోయారని ప్రస్తుతం గెట్ టు గెదర్ ని ఫ్యాషన్ షో లని ఇలాంటి వాటికి కి ప్రజలు అలవాటై పోయారని అన్నారు . ప్రభుత్వం సాంప్రదాయ ఆటలు శారీరక సౌష్టవం మంచి ఆరోగ్యం కోసం తొక్కుడు బిళ్ళ,ఉప్పుశర్రు ,పులి మేక,రాళ్ళశర్రు, కుంటుకుంటూ , దాగుడుమూతలు వంటి ఆటలను జెడ్పీ ఉన్నత పాఠశాల పమిడిముక్కలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. మండలం లోని అన్ని పాఠశాలల్లో క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.కేశవ నారాయణ, పి.డి. ఇ.వెంకట నారాయణ , ఉపాధ్యాయులు రామకృష్ణ,సమంత మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మూలధనం పెంచేందుకు కృషి చేయాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులను సమీక్షించడానికి, స్థానిక సంస్థల ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి ప్రణాళికేతర మరియు మూలధన వ్యయాలను తీర్చడానికి స్థానిక సంస్థల అవసరాలను అంచనా వేయడానికి, మూలధన ఆస్తుల నిర్వహణ మరియు ఖర్చుల అంచనా కోసం నిబంధనల మేరకు మూలధనం పెంచేందుకు కృషి చేయాలని 5వ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ప్రొఫెసర్ ఎస్ రత్నకుమారి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో బుధవారం 5వ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ వారు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి డా. ఆర్‌సి. ఆనంద్ కుమార్ ద్వారా ఏర్పాటు చేసిన సమావేశంలో 5వ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ అధ్యక్షతన ప్రొఫెసర్ ఎస్ రత్నకుమారి, చైర్ పర్సన్‌గా ప్రొఫెసర్ కెవి. రమణారెడ్డి, సభ్యకార్యదర్శిగా ప్రొఫెసర్ ఎం. ప్రసాదరావు, ప్రొఫెసర్ ఎంవిఎస్ పద్మరావు, కె.కృపారావు జిల్లాలోని డివిజనల్ పంచాయితీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు విస్తరణాధికారులు మరియు పంచాయితీ కార్యదర్శులతో ఇన్స్ట్రక్షన్ ప్రోగ్రామ్ జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఆర్‌సి ఆనంద్ కుమార్ మరియు జిల్లా పంచాయితీ అధికారి ఎస్‌వి. నాగేశ్వర నాయక్ పాల్గొన్నారు.

గ్రంథాలయ స్ఫూర్తి ప్రదాత వెంకట రమణయ్య

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్. అఖిల భారత గ్రంథాలయ సంఘం ఏర్పాటు చేసి భారతదేశంలో బాలబాలికలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన వ్యక్తి అయ్యంకి వెంకట రమణయ్య అని ఈడేపల్లి గ్రంథాలయ శాఖ నిర్వాహకురాలు కోన వెంకటేశ్వరమ్మ అన్నారు. బుధవారం వెంకటరమణయ్య 134వ జయంతి సందర్భంగా ఈడేపల్లి శాఖ గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, 1890 జూలై 24వ తేదీనజన్మించిన ఆయన కృష్ణాజిల్లా దివి తాలూకా అయ్యంకి గ్రామవాసి అని, అమ్మమ్మ గారి ఊరైన రాజమండ్రిలో బిపిన్ చంద్రపాల్ ఉపన్యాసానికి ప్రభావితులై చదువుకు స్వస్తి చెప్పి బాల భటుల సంఘం ఏర్పాటు చేసి విద్యార్థులచే సేవా కార్యక్రమాలు చేయించిన వ్యక్తి అన్నారు. అంటరానితనాన్ని రూపుమాపే క్రమంలో దళితులను గ్రంథాలయ ప్రవేశం చేయించిన తొలి సంఘసంస్కర్త అయ్యంకి వెంకటరమణయ్య అని, స్వతంత్ర ఉద్యమ సమయంలో వీర్ సావర్కర్ రాసిన పుస్తకాలను రహస్యంగా ముద్రించి పంపిణీ చేసి ప్రజలను చైతన్యపరచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ పాఠకురాలు బి డి సి నిర్వాహకురాలు నాగ సుభాషిని, కె.వి.ఆర్ పార్క్ గ్రంధాలయ నిర్వాహకుడు శీరం నాగ వెంకట ప్రసాద్, స్రవంతి, గ్రంధాయ పాఠకులు పాల్గొన్నారు.

కొండలమ్మకు ఎమ్మెల్యే రాము ఆషాఢ సారె

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: జిల్లాలోని శక్తి పీఠాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచి మండలంలోని వేమవరం కొలువైన శ్రీ కొండాలమ్మ వారి దేవస్థానంలో ఆషాడమాసోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అమ్మవారికి శాస్త్రోక్తంగా ఆషాఢ సారెను సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఎమ్మెల్యే రాముకు మేళతాళాలతో, ఆలయ మర్యాదలతో ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు పూర్ణ కుంభ గౌరవ స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి సమర్పించనున్న సారేను శిరస్సుపై ఉంచుకున్న ఎమ్మెల్యే రాము ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించి సారెను సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కానూరి సురేష్ బాబు, గుడివాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడాలి రామరాజు, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, వల్లభనేని వెంకట్రావు, మల్లిపెద్ది సుబ్రమణ్యం, అడుసుమిల్లి చిట్టిబాబు, వేమవరం సర్పంచ్ మన్నెం పద్మావతి, తదితరులు పాల్గొని శ్రీ అమ్మవారి తీర్థ, ప్రసాదములు స్వీకరించియున్నారు.

ఆయిల్ పామ్ పంట రైతుల కల్పవృక్షం

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం కృష్ణాజిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరింపచేయాలనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ జిల్లా వ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో ఇప్పటికే అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయిల్ ఫామ్ పంట రైతులకు కల్ప తరువుగా మారిందని, పలువురు రైతులు సైతం పేర్కొంటున్నారు. అవనిగడ్డ, చల్లపల్లి, ఘంటశాల మండలాలను వాహన్ కాఫీ లిమిటెడ్ అనుబంధ సంస్థ ఉండవల్లి ఆగ్రోస్ వారికి కేటాయించారు. ఆగ్రోస్ కంపెనీ వారు ఈ మూడు మండలాల రైతులకు మొక్కలను సరఫరా చేయడం, పంటను కొనుగోలు చేయడం చేయాల్సి ఉంది. ఒక హెక్టారుకు 143 మొక్కలు నాటాల్సి ఉండగా, వీటికి 29 వేల రూపాయలు అయ్యే ఖర్చును ముందుగా మొక్కలకు నగదు చెల్లించే అవసరం లేకుండా ఉచితంగా సరఫరా చేస్తుందని ఆగ్రోస్ కంపెనీ డిజిఎం బి హరికృష్ణ బుధవారం విలేకరులకు తెలిపారు. హరికృష్ణ విలేకరులతో మాట్లాడుతూ ఈ మూడు మండలాల్లో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్యాన శాఖతో కలిసి గ్రామస్థాయిలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని ఇప్పటికే కొంత మంది రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ముందుకు వచ్చారన్నారు. అశ్వరావుపాలెం, మోదుమూడి, దక్షిణచిరువోల్లంక గ్రామాలకు చెందిన రైతులు ఆయిల్ ఫామ్ పంట ప్రారంభించారన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయిల్ ఫామ్ మోగా మేళా నందు ఆయిల్ ఫామ్ పంటపై ప్రభుత్వ రాయితీల గురించి డి.హెచ్ లు జ్యోతి వివరించడం జరిగిందని, ఉండవల్లి ఆగ్రోస్ ఉచితంగా మొక్కలు సరఫరా చేస్తునందున రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఫామ్ ఆయిల్ పంట వేసి ప్రతి ఇంట సిరులు పంట కావాలని హరికృష్ణ కోరారు.

సరసమైన ధరలకే నాణ్యమైన సరుకులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : సరసమైన ధరలకే నాణ్యమైన సరుకులు ప్రభుత్వ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మచిలీపట్నం డివిజన్ తూనీకలు, కొలతల ఇన్‌స్పెక్టర్ ఎన్ ఈశ్వరరావు అన్నారు. అవనిగడ్డ మోర్ సూపర్ బజార్‌లో ఏర్పాటు చేసిన స్టాల్‌ను దివి వినియోగదారుల పరిరక్షణ మండలి అధ్యక్షులు లకనం నాగాంజనేయులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కాకుండా అధిక ధరలకు ఆహార పదార్థాలు అమ్మిన, తూనీకలు, కొలతలలో మోసాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బిపిటి స్టీమ్ రైస్ 49 రూపాయలకు, పచ్చి సోనామసూరి బియ్యం 48 రూ॥లకు, దేశవాలి కందిపప్పు 160 రూ॥లకు ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. రైతు బజార్‌లలో రిటైల్ దుకాణాల వద్ద ఈ స్టాల్స్‌ను తూనీకలు, కొలతల శాఖ, సివిల్ సప్లై వినియోగదారుల సమైక్య ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మోర్ సూపర్ బజార్ మేనేజర్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో రాష్ట్రాన్ని మోసం చేశారు : శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని ఆశించిన ప్రజలకు తీవ్ర నిరాశ కలిగింది కేంద్రం చేప్పే మాటలు ఘనంగా చేతులు రిక్త హస్తాలుగా ఉన్నాయని జైభీమ్ భారత్ రావ్ పార్టీ అధ్యక్షులు,హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ ఎద్దేవ చేశారు.బుధవారం గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను మోసం చేయటానికి కేంద్రం తనవంతూ కృషి చేసిందన్నారు.రాజధానికి రూ.15 వేల కోట్లను నేరుగా గ్రాంగ్‌టా ప్రకటించ కుండా ప్రపంచ బ్యాంకు వంటి వాటి నుండి అప్పుగా ఇస్తామని దానికి తాము ష్యూరిటీ ఇస్తామని చేప్పితే దానికి రాష్ట్ర ప్రభుత్వం మనకు ఎదో మేలు జరిగినట్లు గోప్పలు చేప్పుకోవటం దారుణం అన్నారు. అభివృద్ధి అంటే ఏంటో తెలియని అనాగరిక సమాజం లోకి వెళ్తున్నాం అనిపిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అడగలేని స్థితి, కేంద్ర వైఖరి రాష్ట్రానికి శాపంగా మారిందన్నారు.నిర్మల సీతారాం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై రాజకీయ నాయకుల మాటలు రాష్ట్రాన్ని అంధకారం లోకి తీసుకెళు న్నాయన్నారు. ప్రభుత్వం ప్రజల కళ్ళకు గంతలు కడుతుంది 164 సీట్లు సాధించిన ప్రభుత్వం కేంద్రం కాళ్ల వద్ద సకిల పడుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది. 0.5 శాతం ఓటు శాతం లేని బీజేపీకి అధికారం లో భాగం చేసి ఆంధ్రప్రదేశ్ కి బీజేపీ చేస్తున్న మోసాన్ని గుర్తించటం లేదన్నారు.సినిమా యాక్టర్ జబర్దస్త్ యాక్టర్స్‌తో ప్రచారం చేసి గెలిస్తే అది గొప్ప మనకి.రాష్ట్ర ప్రయోజనాల గురించి బీజేపీ అడగని పరిస్థితిపై సిగ్గు పడుతున్నా అన్నారు. సీఎం చంద్రబాబు న్యాయం జరిగిందని ఏలా చెపుతారన్నారు.35వేల కోట్లు ఆంధ్రప్రదేశ్ ప్రజలు టాక్స్ ల రూపంలో కేంద్రానికి వెళుతుంది మరి మనకు వచ్చేది ఏంత అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు పరసా సురేష్,తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో ధర్నా చేసే అర్హత జగన్‌కు లేదు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాజ్యాంగాన్ని విచ్ఛిన్నకరం చేసి పరిపాలన చేసిన జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీలో రాజ్యాంగాన్ని విచ్ఛిన్నకరం చేస్తున్నారంటూ ధర్నా చేయటానికి సిగ్గు ఉందా అసలు ఎలా చేస్తారని వైకాపా బాధితుడు విశాఖపట్నంకు చెందిన రెడ్డి గౌతమ్ ప్రశ్నించారు.బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో సామాజిక కార్యకర్త చక్రితో కలసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు ఐదు సంవత్సరాలు రాజ్యాంగాన్ని పట్టించుకోకుండా అమాయకులైన ప్రజలపై అక్రమ కేసులు బనాయించాలన్నారు. దాంతో తాను హైకోర్టులో కేసు నమోదు చేయటంతో అనాటి విశాఖ సిపి,డిజిపి మూడుసార్లు కోర్టుకు కూడా హాజరయ్యారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ కేసు సుప్రీంకోర్టులో ఉందన్నారు . రాజ్యాంగాన్ని వ్యవస్థలోని నాశనం చేసిన జగన్మోహన్ రెడ్డికి ఢిల్లీలో రాజ్యాంగాన్ని విచ్ఛిన్నకరం చేస్తున్నారంటూ నిరసన చేసే హక్కు లేదన్నారు ప్రస్తుత ప్రభుత్వంలో తమకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు.

శాకంబరి ఉత్సవాలు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక పుల్లలపాడు వంతెన వద్ద గల శ్రీబాల గణపతి స్వామి వారి దేవస్థానంలో శాకంబరీ దేవి ఉత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా పండ్లు, కాయగూరలు, ఆకుకూరలు అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి వారికి వేద పండితులు పంచ హారతులిచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివపురాణం, గణపతి పురాణాల ప్రకారం శాఖాంబరి ఉత్సవాలకు మూల శ్రీ విగ్నేశ్వర స్వామివారైనని వేద పండితులు తెలిపారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ నేడు దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ వేడుకల్లో దేవస్థానం కమిటీ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

SESHADRI RAO
GUDLAVALLERU ENGINEERING COLLEGE
Seshadri Rao Knowledge Village, GUDLAVALLERU - 521 356, Krishna District, A.P.
Ph: 08674-273737/273888, Fax No.08674-273957
Sponsored by AANM & VVRSR Educational Society, Gudlavalleru
(A Non-Minority private unaided Institutions)

Notification for Admission into 1st B.Tech under Category B - NRI seats for Academic Year 2024-25

Applications for admission into **1st Year** of the following **B.Tech** courses under **Category B - NRI seats** may be obtained from the college office or downloaded from the college website **www.gecgudlavalleru.ac.in** on or before **27-07-2024**

Category B - NRI Seats:
CE-9, EEE-18, ME-9, ECE-36, CSE-54, IT-36, AI&DS-27, IoT-18, CSE(AI&ML)-18

Filled in applications along with copies of relevant certificates should be submitted in the college office on or before **27-07-2024** by paying the registration fee of Rs.2,000/- in the form of cash or D.D. The eligibility and admission will be as per the Government Orders. Annual Tuition Fee is **$5000 (Five Thousand Dollars)**. The merit list will be placed on college Notice Boards & Website on **29-07-2024**. For other information visit the college website.

SRGEC/Advt/2024, dt.25-07-2024 Secretary & Correspondent

డయేరియా ప్రబలకుండా చర్యలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయలో మండల స్పెషల్ ఆఫీసర్ మరియు లీగల్ మెట్రా లజీ ఆఫీసర్ ఎన్టీఆర్ జిల్లా కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లగా నియమించబడిన వివిధ శాఖల మండల స్థాయి అధికారులకు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను త్వరతగతిన గ్రామాలలో జరిగే విధంగా నియమించినట్లు వివరించారు. ప్రస్తుతం అధిక వర్షాలకు గ్రామాలలో ఎటువంటి ఇబ్బం దులు లేకుండా మరియు ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామాల్లో డయేరియా ప్రబలకుండా గ్రామ పంచాయతీలు పరిశుభ్రమైన నీటిని అందించుటకు తగ్గు చర్యలు తీసుకోమని అలాగే ప్రజలు పరిశుభ్రమైన ఆహారం తీసుకోమని ప్రచారం చేయించుట, అంగన్వాడి సెంటర్లు మరియు స్కూల్స్ విజిట్ చేయమని తెలిపారు. ఇతర ప్రభుత్వ కార్యక్రమాలను కూడా కూడా మానిటర్ చేయమని తెలిపారు. బాల్య వివాహాల నివారణ కొరకు ప్లే కార్డులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. శ్రీ సాయి హర్ష,తహసిల్దార్ అమ్మాజీ . ఐసిడిఎస్ సిబ్బంది. స్కూల్ విద్యార్థులు మరియు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర- కంచికచర్ల: పారిశుద్ధ్యం లోపించకుండా పని చేయాలని సర్పంచ్ వేల్పుల సునీత కార్యదర్శి, బ్రహ్మం తెలిపారు. గ్రామంలో ఎప్పటికప్పు దు చెత్తను డంపింగ్ యార్డ్ తీసుకు పోవడం జరుగుతుందని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.వర్షాభావం తో దోమలు వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది గనుక ఫాగింగ్ తో దోమలు నివారణకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గ్రామం లో వర్షాభావం తో దోమలు వ్యాప్తి ఎక్కువగా ఉన్నందున ప్రజలు అనారోగ్యానికి గురికా కుండా ఉండేందు కు ముందస్తు చర్యలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలు లేకుండా చూసు కోవాలని అన్నారు. దోమలు వల్లడెంగ్యూ మలేరియా టైఫాయిడ్ విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున చుట్టూ ప్రక్కల పరిసరాలను శుభ్రపరుచు కోవాలని మురుగునీరు లేకుండా చూసుకోవాలని అన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసిన సీపీ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ఎన్టీఆర్ జిల్లా సీపీ ఎస్వీ రాజశేఖరబాబు కలిశారు. మంగళగిరి కార్యాయలంలో బుధవారం పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్ సృజన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సాధారణ తనికీలో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డులో ఈవీఎంలను భద్రపర్చిన గోదామును జిల్లా కలెక్టర్ జీ.సృజన బుధవారం పరిశీలించారు. గోదాముకు వేసిన సీల్, ఈవీఎంల రక్షణ, భద్రత ఏర్పాట్లును క్షుణ్ణంగా పరిశీలించి పర్యవేక్షణ రిజిస్టర్‌లో కలెక్టర్ సంతకం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీప్యాట్‌లను తనికీ చేసి పరిశీలించి సమగ్ర నివేదిక అందించాలని ఆదేశాలున్నాయన్నారు. ఈవీఎంల గోదాముల వద్ద విదులు నిర్వహిస్తోన్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమారాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిదుల సమస్యంలో తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరిండెంట& దుర్గాప్రసాద్, రూరల్ తహసీల్దార్ జాహ్నవి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

కూలి రేట్లు పెంచాల్సిందే..

ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ సెక్రెటరీ వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ కార్గోలో లోడింగ్ అన్‌లోడింగ్ పనులు చేసే ముఠా కార్మికులకు కూలి రేట్లు పెంచాల్సిందేనని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య డిమాండ్ చేశారు. చాలీచాలని కూలితో జీవించటం కష్టంగా ఉందన్నారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నందు బుధవారం ఆర్టీసీ అధికారులతో సమావేశమై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్గో యజమాన్యం గడిచిన ఏడాదికి కార్గో ద్వారా రూ.193 కోట్లు ఆదాయం పొందడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం కూడా రూ.500 కోట్లకు టార్గెట్ పెట్టుకున్నారని ఈ టార్గెట్‌లో హమాలీల కూలి రేట్ల గురించి ఆలోచించాలని కోరారు. సమాజంలో గౌరవంగా జీవించాలంటే కనీసం రూ.26,000 ఉండాలన్నారు. కష్టమైన పని చేసే ఫుటా కార్మికులకు పదివేలకు మించి రావడం కష్టతరంగా ఉందన్నారు. ఇంతకాలం నమ్ముకొన్న పనినే చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నారని చెప్పారు. ధరలు విపరీతంగా పెరిగిన కారణంగా ప్రస్తుతం ఇస్తున్న కూలి రేట్లు గిట్టుబాటు కావడం లేదన్నారు. ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా అగ్రిమెంటు ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కూలీ రేట్లులు పెంచాల్సి ఉందన్నారు. ముఠా కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని అలాగే పని భద్రత, సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వేముల రాంబాబు,కోశాధికారి వాసు అధికారులు ప్రవీణ్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మహిళా సాదికారిత దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తోన్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.సృజన పిలుపునిచ్చారు. స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సెర్ప్-డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మహిసారధ్య పరిశ్రమలపై ఏర్పాటు చేసిన ఎక్స్‌పో, మేధోమథన సదస్సును బుధవారం కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేదరికాన్ని రూపుమాపేందుకు మహి ళలను ఆర్థిక సాదికారిత ది శగా నడిపంచి వారి కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు వీలుగా అమలు చేస్తోన్న వివిధ పథకాలను స్వయం సహాయ సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాచారమనేది అనేది చేరాల్సిన వ్యక్తికి సరిగా చేరకుంటే పథకాలు లేదా కార్యక్రమాలు పూర్తి స్థాయిలో ఫలితాలు ఇవ్వవన్నారు. ఈ సమస్యలను ఈ సదస్సు ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, స్టాండప్ ఇండియాలను ఉపయోగించుకుని యూనిట్‌ను ఏర్పాటు చేసి వ్యాపారాలు నిర్వహించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ ఏడాది 10వేల యూనిట్లు ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. వ్యాపారాలు దిగ్విజయంగా నిర్వహించేందుకు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించటం జరుగుతుందని రాష్ట్రం, దేశాభివృద్ధిలో మహిళాశక్తి భాగం కావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో స్త్రీ నిధి ఎండీ నాంచారయ్య, పీఎంఎఫ్ఎంఈ జెడ్ఎం జనార్ధన్, వ్యవసాయ అధికారి సాకా నాగమణెమ్మ, పశు సంవర్ధక అధికారి డా.విద్యాసాగర్, ఉద్యాన అధికారి బాలాజీకుమార్, ఎంపీ ఎంబీ వీడీ సుభానీ, నైపుణ్యాభివృద్ధి అధికారి నరేష్, కేవీఐసీ డైరెక్టర్ గ్రీవ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుంది

దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.సృజన తెలిపారు. విభిన్న ప్రతిబావంతులు, హిజ్రాలు, వయోవృద్దులు సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి గ్రామానికి చెందిన వికలాంగురాలు కుమారికి రూ.లక్షా 15 వేల 540 విలువైన మూడు చక్రాల మోటార్ వాహనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానాకి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఇందులో భాగంగా అవసరమైన ఉపకరణాలు ట్రై సైకిళ్లు, లాప్‌టాప్‌లను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. శారీరక వైకల్యం అనేది జీవనానికి అడ్డంకి కాకుండదని వారికి మరింత తోడ్పాటు అందిస్తుందన్నారు. ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగి సకాంగులకు తీటుగా అనుకున్న లక్ష్యాలను సాదించాలన్నారు. వికలాంగులకు కృత్రిమ అవయువాలు, వినికియంత్రాలు, బదిరి, మూడు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, టచ్ ఫోన్లు, ఉపకరణాలు పంపిణీతో పాటు బ్యాంకుల నుంచి రుణాలు అందిస్తున్నామన్నారు. దివ్యాంగుల్లో ఆత్మస్థైర్య నిపేలా క్రీడా పోటీలు, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ ద్వారా వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిబావంతులు, హిజ్రాలు, వయోవృద్దులు సంక్షేమ సహాయ సంచాలకులు కామరాజు పాల్గొన్నారు.

నవయుగ వైతాళికుడు జాషువా

సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) : సామాజిక న్యాయ రుగ్మతలను రూపుమాపడానికి నిరంతరం తన జీవితం యావత్తు కృషి చసిన పద్మ విభూషణ గుర్రం జాషువా నవయుగ వైతాళికుడని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. గుర్రం జాషువా 53వ వర్ధంతి సందర్భంగా 53వ డివిజన్‌లో జాషువా చర్మకార సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాషువా తన కవితా శైలితో పండితోత్తములను కూడా మెప్పించిన కవి పండితుడని కొనియాడారు. నేను విశ్వ నరుడను... అని వెలుగెత్తి చాటిన సామాజిక విప్లవకారుడని పేర్కొన్నారు. ఆంధ్రదేశంలో ఉర్రూతలూగించిన సత్య హరిశ్చంద్రుడు నాటకంలో అనేక పద్యాలు రాసి ప్రజలను మెప్పించిన గొప్ప వేదాంతి అన్నారు. ముందుగా గుఱ్ఱం జాషువా చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. దోనేపూడి శంకర్‌తో పాటుగా సీపీఐ సీనియర్ నాయకులు పల్లా సూర్యరావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కోశాధికారి ఆర్.పిచ్చయ్య, ఆర్.యాకోబు, ఆర్.మిఖాయేల్, సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.ప్రభుదాస్, వైసీపీ నాయకుల కూరాకుల నాగ, జగ్గుపిల్లి శ్రీనివాస్, టీడీపీ నాయకులు మల్లెపు రాజు, చీర్ల రామస్వామి సీపీఐ 47వ డివిజన్ ఇంఛార్జ్, 47వ డివిజన్ కార్యదర్శి డీవీ రమణబాబు, సభ్యులు ఐ.రత్న శేఖర్, జి.యేసు, పి.శామ్యూల్, వి.బాబు, ఎస్కే ఇక్బాల్, కె.వెంకటేశ్వరరావు, ఆర్.దావీదు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం : ఏసీపీ మురళి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంత వేగంగా విస్తరిస్తున్నదో ..అంతే వేగంతో సైబర్ నేరాల ఉచ్చులో యువత పడిపోతున్నారని విజయవాడ వెస్ట్ ఏసీపీ మురళికృష్ణారెడ్డి అన్నారు. బుధవారం భవానీపురం ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరి చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్లు వచ్చాయన్నారు. ఇప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రభావం ఎక్కువ ఉందని, దీనికి రెట్టింపుగా సైబర్ నేరగాళ్ల సంఖ్య కూడా పెరుగుతున్నదన్నారు. ఏదో ఒక లింక్ పంపించి ఆశ చూపడంతో అమాయక యువత వారి ఉచ్చులో పడి నిలువునా దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. అవగాహనతోనే సైబర్ నేరాలను నివారించే అవకాశం ఉందని చెప్పారు. సెల్‌ఫోన్‌ల వినియోగం పై అంతగా అవగాహన లేని ఖాదారుల సొమ్మును సులువుగా కాజేస్తున్నారని తెలిపారు. కష్టపడి సంపాదించి బ్యాంకులో భద్రంగా ఉంటుందని దాచుకున్న ఖాతాదారులు ..తమ బ్యాంకు వివరాలు, ఓటీపీ నంబర్లను అపరిచితులు, ఇతరులెవరికి వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వొద్దన్నారు. అలాగే శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. యువత గంజాయి, డ్రగ్స్ మాదక ద్రవ్యాలకు దూరంగా వుండాలన్నారు. అలాగే సోషల్ మీడియా ప్రభావం చదువులకు అడ్డంకిగా మారిందని, వీటికి దూరంగా వుండాలన్నారు. ద్విచక్రవాహనదారుడు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలని తెలిపారు. ఈ సదస్సులో భవానీపురం సీఐ ఉమామశ్వరరావు, సైబర్ క్రైమ్ సీఐ శ్రీను, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

తపాలాసేవలకు యువత చేరువ కావాలి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: తపాలాశాఖ అందిస్తున్న సేవలకు యువత చేరువ కావాల్సిన అవసరం ఉందని ఆశాఖ గుడివాడ ఏఎస్పీ ఆసిఫ్ అన్నారు. విస్సన్నపేట శ్రీశ్రీ కళాశాలలో బుధవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తపాలాశాఖ తాము అందిస్తున్న సౌకర్యాలపై యువతకు అవగాహన కల్పించే దిశగా దేశవ్యాప్తంగా 5000 ప్రాంతాల్లో సదస్సుల నిర్వహణకు పిలుపునిచ్చిందన్నారు. దీనిలో భాగంగా గుడివాడ రీజియన్ పరిధిలో విస్సన్నపేటలో తొలి సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డాక్ ఉజాలా పేరుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా యువతను తపాలా సేవల్లో భాగస్వాములను చేసే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా తమశాఖ అందిస్తున్న పలు సౌకర్యాలు, బీమా, పొదుపు పథకాలను వివరించారు. అనంతరం తపాలాశాఖ అమలు చేసే పలు పథకాలకు సంబంధించిన బ్రోచర్లు ఆవిష్కరించి, విద్యార్థులతో కలసి గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు పోస్టల్ శాఖ ఇన్‌స్పెక్టర్లు సురేష్, కిశోర్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన పీడీ ఉమాదేవి

విశాలాంధ్ర- నందిగామ: నందిగామ మండలం అంబర్పేట అంగన్వాడి కేంద్రం ప్రాథమిక పాఠశాల ను బుధవారం ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి,ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పిడి జి ఉమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలో విద్యార్థుల హాజరుశాతం,వంటగదిని పరిశీలించి పిల్లల కు ప్రభుత్వం అందజేస్తున్న మెనుపై ఆమె పరిశీలించారు. పిల్లలను ఫ్రీ స్కూల్లో విద్యా బోధన పై పలు అంశాల ను రాబట్టారు. నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పనితీరును పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ సదస్సు లో బాల్యవివాహాలు జరిగే నష్టాలను తెలుపుతూ బాల్యవివాహ నిరోధక చట్టం పై పలు అంశాలను తెలిపారు. ఆడపిల్లలు18 సంవత్స రాలు,పురుషులు 21సంవత్సరం నిండిన తర్వాత వివాహం చేసుకోవా లని తెలిపారు. ఎంపీడీవో విశ్వనాథ్, సిడిపిఓ భాగ్య రేణుక మాట్లాడుతూ బాల్యవివా హాలు చేస్తే లక్ష రూపాయ ల జరిమానా, రెండు సంవత్సరాల జైలు శిక్ష పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, అసిస్టెంట్ సిడిపిఓ కృష్ణ కుమారి, సూపర్వైజర్లు వెంకట్రావమ్మ, కరుణకుమారి, అంగన్వాడి టీచర్ బేబీ రాణి,జిల్లా పరిషత్ హెచ్ఎం విజయలక్ష్మి మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

-ఇంటిపరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం. సుహాసిని

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : సిజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎం. సుహాసిని తెలిపారు. రెడ్డిగూడెం మండలం నాగులూరు, దళితవాడలలో ఆమె బుధవారం సందర్శించి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్ల లేకుండా చూసుకోవడం ద్వారా దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలన్నారు. ప్రజలు వర్షాలు పడుతున్నందు వల్ల సిజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ, చికెన్ గునియా, బోధకాలు, మెదడువాపు వ్యాధులు దోమల వస్తాయన్నారు. కలుషిత నీరు ఆహార ప్రదార్థాల ద్వారా అతిసారా టైఫాయిడ్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది ఇంటింటికి లార్వాను తొలగించడంతో పాటు జ్వరాల సర్వేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెడం వైద్యాధికారి సందేష్, మలేరియా సబ్ యూనియన్ ఆఫీసర్ వలి, ఎంపీడీవో ఆశీర్వాదం, ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, సూపర్‌వైజర్, హెల్త్ అసిస్టెంట్లు, ల్యాబ్ టెక్నిషియన్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

అంతర్ జిల్లాల దొంగ అరెస్ట్

రూ.10.36లక్షల విలువైన బంగారం, రూ.1.67లక్షల నగదు స్వాధీనం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): పదేళ్లుగా చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లాల దొంగను విజయవాడ టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు పశ్చిమ జోన్ ఏసీపీ మురళీకృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక కొత్తపేట(టూ టౌన్) పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన రాత్రి టూ టౌన్ స్టేషన్ పరిధిలో అంబాపురంలోని ఓ ఇంట్లో చోరీ జరిగిందని చెప్పారు. బాధితుని ఫిర్యాదు మేరకు సీఐ టి.గణేష్ నేతృత్వంలో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారని తెలిపారు. చోరీ జరిగిన ఇంటికి పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి ఓ పాత నేరస్తుడిపై నిఘ పెట్టారని చెప్పారు. ఈ నేపథ్యంలో బుధవారం చిట్టినగర్ సమీపంలోని ఎర్రకట్ట వద్ద వాంబేకాలనీకి చెందిన పాత నేరస్తుడు ములకల నిరంజన్ అలియాస్ చందు(32)ను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా, చోరీ చేసినట్లు అంగీకరించాడని వివరించారు. అతని వద్ద నుంచి టూ టౌన్, అజిత్‌సింగ్‌నగర్, నున్న రూరల్, ఏలూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడిన కేసులకు సంబంధించి రూ.10,36,000 విలువైన 148 గ్రాముల బంగారం, రూ.42,910 విలువైన 613 గ్రాముల వెండి, రూ.1,27,500 నగదు, ఒక సెల్‌ఫోన్, కెమెరా కలిపి మొత్తం రూ.12,46,410 విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నిందితుడు ఫంక్షన్లలో వంట చేసేందుకు వెళుతుంటాడని, పేకాట వంటి జూదాలతోపాటు ఇతర దురలవాట్లకు బానిసగా మారి సులభంగా డబ్బులు సంపాదించాలని పదేళ్లుగా చోరీలకు పాల్పడుతున్నాడని చెప్పారు. ముందుగా రెక్కీ నిర్వహించి తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నాడని తెలిపారు. విజయవాడ, ఏలూరు పరిసర ప్రాంతాల్లో 60కి పైగా దొంగతనాలు చేశాడని చెప్పారు. నిందితుడిని చాకచక్యంగా అరెస్టు చేసి సీఐ గణేష్, డీఎస్ఐ రాజా నరేంద్రలను ఏసీపీ అభినందించారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT VIJAYAWADA
ACP No.264 of 2022
BETWEEN:
Vajrankura Chit Fund Pvt Limited Vijayawada Branch, Rep by it's Legal Officer, MD Gouse Mohiuddin Son of Abdul Rasheed, Resident of Vijayawada **- DISPUTANT**
And
